## హాయిగా...ఊయలూగెగా...

పచ్చటి ప్రకృతి ఒడిలో, పారే సెలయేళ్ల ఝరిలో ఊయలలూగాలని ఎవరికి మాత్రం ఉండదు? ఆ కోరికేదో కవితలా, కలలా మిగిలిపోతుందేమో నన్న బెంగ అక్కర్లేదు. ఇదిగో ఇక్కడ కనిపిస్తున్న వేలాడే వంతెన అచ్చంగా అలాంటి అనుభూతినే కలగజేస్తుంది. కెనడాలోని నార్త్ వాంకూవర్‌లో ఉండే దీన్ని క్యాపిలానో సస్పెన్షన్ బ్రిడ్జిగా పిలుస్తారు. అక్కడి క్యాపిలానో నది మీదుగా 230 అడుగుల ఎత్తులో, రెండు కొండలను కలుపుతూ సుమారు 460 అడుగుల పొడవుతో ఉంటుందీ వంతెన. 250 ఏండ్లకు పైగా వయసుండే ఇక్కడి చెట్లనూ, ఒంపులు తిరిగి ప్రవహించే నదినీ ఈ వేలాడే వంతెన మీదుగా ఆస్వాదించేందుకు ఏటా పన్నెండు లక్షల మందికిపైగా పర్యాటకులు వస్తారట!

